



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
నవంబరు 3, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




## ఘనంగా రాహుల్ జోడో పాదయాత్ర

### పాదయాత్రలో పాల్గొన్న నవారు మల్లారెడ్డి

వార్త మిర్రర్ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానుల తో కలసి పాదయాత్ర చేస్తూ శంషాబాద్ నుండి చార్మినార్ వరకు కొనసాగింది. అట్లాగే చారిత్రాత్మక మైన చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండా రాహుల్ గాంధీ ఆవిష్కరించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి , ఇతర రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నాయకులతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు, డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి గారు, బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీ చార్మినార్ వద్ద చేసిన అద్భుత మైన హిస్టారికల్ ఘట్టం లో నేను ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గా పాదయాత్ర చేస్తు పాల్గొనటం ఆ సంతోషం ఉందని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి తెలిపారు. అదే విధంగా హైద్రాబాద్ లో చార్మినార్ గుండా సాగిన భారత్ జొడో యాత్ర తప్పకుండా ప్రతి తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానుల కు ఒక మధురమైన ఘట్టం గా ఎప్పటికీ నిలిచి పోతుంది అని చెప్పవచ్చునని నవారు మల్లారెడ్డి తెలిపారు.

# పోలింగ్‌కు అంతా రెడీ

**ఎన్నికల సామగ్రితో సెంటర్లకు చేరిన సిబ్బంది**

**మొత్తం ఓటర్ల సంఖ్య 2,41,367**

**సమస్యాత్మక కేంద్రాలపై స్పెషల్ ఫోకస్**

**ప్రతి గంటకూ ఓటింగ్ శాతం నమోదు**



నల్గొండ : రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్న మునుగోడు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్‌జరగనుంది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఎన్నికల్లో మొత్తం 2,41,367 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. ఇందులో 1,21,501 మంది పురుషులు, 1,19,859 మంది మహిళలు, ఇతరులు ఏడుగురు ఉన్నారు. మొత్తం ఏడు మండలాల్లో కలిపి 298 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అర్బన్ పరిధిలో 35, రూరల్ పరిధిలో 263 పోలింగ్ కేంద్రాలున్నాయి. ఒక్కో పోలింగ్‌స్టేషన్‌పరిధిలో ఒక ప్రిసైడింగ్‌ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్‌ఆఫీసర్‌తో పాటు సహాయ సిబ్బంది ఉంటారు. మొత్తంగా 373 మంది పీఓలు, 373 మంది ఏపీఓలు, 740 జీపీఓలు విధులు నిర్వహిస్తారు. ఎన్నికల పరిశీలనకు 199 మంది మైక్రో అబ్జర్వర్లు, 50 ఫ్లయింగ్‌స్క్వాడ్స్, 16 మంది నోడల్ అధికారులను నియమించారు. 1,492 మంది పోలింగ్ సిబ్బంది బుధవారం రాత్రే వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. చండూర్‌లోని డాన్ బాస్కో జూనియర్ కాలేజీలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేశారు. రూట్ల వారీగా ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, స్టాట్యుటరీ, నా న్ స్టాట్యూటరీ మెటీరియల్‌తో పోలింగ్ సిబ్బంది ప్రత్యేక బస్సుల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఉప ఎన్ని క సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, భాస్కర్ రావు, రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ మెటీరియల్ పంపిణీని పర్యవేక్షించారు. కాగా, ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా గంటగంటకూ నేరుగా పోలింగ్ కేంద్రం నుంచి ఓటింగ్ శాతం నమోదు చేయనున్నారు. ఈమేరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

**మొదటిసారి ఆధునీకరించిన ఓటరు గుర్తింపు కార్డులు**

తొలిసారి ఆధునీకరించిన ఓటరు గుర్తింపు కార్డులు అందజేస్తుండగా.. ఓటరు స్లిప్పుల పంపిణీ ఇప్పటికే పూర్తి చేశారు. ఆన్‌లైన్‌లోనూ ఈ స్లిప్‌లను అందుబాటులో ఉంచారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో షామియానాలతో పాటు వృద్ధులకు వీల్‌చైర్లను ఏర్పాటు చేస్తున్నారు. తాగునీటిని అందుబాటులో ఉంచుతున్నారు.

**ఒక్కో స్టేషన్‌లో మూడు బ్యాలెట్ యూనిట్లు**


ఉప ఎన్నికల బరిలో 47 మంది అభ్యర్థులు నిలిచారు. ఒక్కో బ్యాలెట్‌లో 16 మంది అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉంటుంది. దీంతో ఒక్కో పోలింగ్‌స్టేషన్‌లో మూడు బ్యాలెట్‌యూనిట్లను వినియోగిస్తున్నారు. ఒక కంట్రోల్‌యూనిట్, మూడు బ్యాలెట్‌యూనిట్లు, ఒక వీవీప్యాట్‌చొప్పున మొత్తం 1207 బ్యాలెట్ యూనిట్స్, 403 కంట్రోల్ యూనిట్లు, 403 వీవీ ప్యాట్లను పోలింగ్‌స్టేషన్లకు చేర్చారు. ఎక్కడైనా సాంకేతి సమస్య వస్తే ఈవీఎంలను రిపేర్ చేసేందుకు బెల్‌కంపెనీ ఇంజినీర్లను అందుబాటులో ఉంచారు.

# ప్లాన్ ప్రకారమే దాడి: ఈటల


**నాకేం జరిగినా సీఎం కేసీఆర్?దే బాధ్యత... దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిక**




హైదరాబాద్ : తన హత్యకు కుట్ర జరుగుతోందని, స్కెచ్ ప్రకారమే మునుగోడులో తనపై దాడి జరిగిందని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. తనకు ఒక్క రక్తపు బొట్టు కారినా సీఎం కేసీఆరే బాధ్యత వహించాలని అన్నారు. బుధవారం బీజేపీ స్టేట్ ఆఫీసులో ఆయన మీడి యాతో మాట్లాడారు. “బిడ్డా.. నన్ను చంపుతావా? చంపి బతికి బట్టకడ్తవా? నాపై దాడి జరిగితే కేంద్రంలో అధికా రంలో ఉన్న మా పార్టీ చూస్తూ ఊరుకుంటుందా?” అని కేసీఆర్ కు ఈటల వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ ప్రోత్సా హంతోనే బీజేపీ నేతలపై దాడులు జరుగుతున్నా యని ఆరోపించారు. హుజూరాబాద్?లో అవసరం లేకున్నా, అనేక మందికి గన్ లైసెన్సులు ఇచ్చారన్నారు. “హుజూ రాబాద్‌లో టీఆర్ఎస్ ఓటమితో నాపై కేసీఆర్ పగ పట్టారు. అందుకే దాడులు చేయిస్తున్నారు. నా భార్య జమున తన సొంతూరు ప్రచారానికి వెళ్తే అడ్డుకునే ప్రయత్నం చేశారు. అసభ్య పదజాలంతో దూషించారు. టీఆర్ఎస్ దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోం” అని హెచ్చరించారు. బీజేపీ కార్యకర్తలు కేసీఆర్ ఆడిస్తే ఆడే తోలు బొమ్మలు కాదని, చెంచాగాళ్లకు బీజేపీ భయపడదని అన్నారు.












# ఢిల్లీని గ్రాండ్ సిటీగా మార్చడమే లక్ష్యం : ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : అభివృద్ధి ఫలాలను అట్టడుగు స్థాయి ప్రజల దాకా చేర్చడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఢిల్లీలోని కల్కాజీలో నివసిస్తున్న పేద కుటుంబాలకు ప్రధాని మోడీ బుధవారం ఇండ్లను పంపిణీ చేశారు. స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్టు కింద 3,024 ఫ్లాట్లను కేంద్ర ప్రభుత్వం నిర్మించింది. ఈ ప్రాజెక్టు మొదటి దశ పూర్తి కావడంతో లబ్ధిదారులకు మోడీ ఫ్లాట్లను అందజేశారు. ఫేజ్ వన్ కింద మొత్తం రూ. 345 కోట్ల నిధులతో ఈ ఫ్లాట్లను నిర్మించారు. అర్హులైన వారికి ఇంటి తాళం అందజేసినప్పుడు వారి ముఖంలో కనిపించిన సంతోషం వెలకట్టలేనిదని మోడీ కామెంట్ చేశారు. కేవలం ఒక్క కల్కాజీ స్లమ్ ఏరియాలోనే 3 వేలకుపైగా ఫ్లాట్లను నిర్మించామన్నా%ఝ%రు. అన్ని సౌకర్యాలు కల్పించి ఢిల్లీని గ్రాండ్ సిటీగా మార్చడంపై ఫోకస్ పెట్టామని మోడీ చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ రాజధాని 190 కి.మీల నుంచి దాదాపు 400 కి.మీల పొడవు పెరిగిందని వెల్లడించారు. మెట్రో సేవలను విస్తృత పరిచినట్లు తెలిపారు. పేదలకు అనుకూలమైన నిర్ణయాలతో పాటు ఢిల్లీ చుట్టూ రహదారులను, అనేక సౌలతులను అభివృద్ధి చేసినట్లు వివరించారు. దిగువ, మధ్యతరగతి వర్గాల వారి హౌసింగ్ లోన్ వడ్డీలపై సబ్సిడీ ఇస్తున్నామని.. తద్వారా పేదల ఇంటి కల నేరవేరడానికి కేంద్రం సాయం చేస్తోందన్నారు. అందుకు రూ. 700 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు.



# బీజేపీ కోరుట్ల పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో తెరాస పార్టీ దిష్టి బొమ్మ దహనం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 02 : జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్, మండల అధ్యక్షులు పంచరి విజయ్. మాట్లాడుతూ నిన్న మునుగోడు మండలం పలివెల గ్రామంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు హుజరాబాద్ ఏమ్మెల్యే ఈటెల రాజేందర్ కాన్వాయ్ మీద కొందరు తెరాస పార్టీ నాయకులు అతి కిరాతకంగా కర్రలతో, రాళ్ళతో దాడి చేయడాన్ని కోరుట్ల భారతీయ జనతా పార్టీ తీవ్రంగ్గా కండిస్తుంది. ప్రజాసామ్య బద్ధంగా ప్రజల ఓట్లతో ఎన్నుకోబడ్డ ఒక శాసన సభ్యుని పైన దాడి చేయడం ప్రజా సామ్యాన్ని కూనిచేయడమే అని. మునుగోడు ఎన్నికలో ఓడిపోతామ నే అక్కసుతోనే బీజేపీ నేతలపై దాడులకు తెగపాతున్నారనీ రానున్న రోజుల్లో మిమ్మల్ని తరిమి తరిమి కొడతామణి ఇంతకు పదింతలుగా మీకు ఉంటదని ఈ సందర్భంగా తెరాస నాయకులకు ఇదే మా హెచ్చరిక అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు రాచామడుగు శ్రీనివాస్ రావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు అంబళ్ల సుదర్శన్, మొలుమూరి రాజ్ మురళి, పోతుగంటి శ్రీనివాస్ బింగి వెంకటేష్, గిన్నెల అశోక్, సోరుపాక రమేష్, ఆకుల రంజిత్, తుక్క రెడ్డి, ఎస్.కె వాజీద్, ఎం ఎ అక్మాల్, వడ్లకొండ శ్రీనివాస్, గుద్దేటి రాజేందర్, కలాల సాయి చందు, ఎర్ర రాజేందర్,దుర్గప్రసాద్ ,బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాదిగే మహేష్, చెట్లపెల్లి సాగర్,సంకు నరేందర్,పత్తి సురేష్,గంట రమేష్, ముకేశ్,కంటం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి రాజు దమ్మ సంతోష్,మర్రిపెల్లి నవీన్, ఓటారికారి నవీన్, కంటం రమణ, లవన్ కుమార్,నరేష్ కుమార్, రాకేష్, జెలందర్, రాజేష్, లక్ష్మణ్ మొదలగు బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యాకర్తలు పాల్గొన్నారు.



# ఈటెల రాజేందర్ కాన్వాయ్ పై మరియు కార్యకర్తలపై టిఆర్ఎస్ గుండాల దాడి నిరసనగా గండి మైసమ్మ చౌరస్తాలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

దుండిగల్ మున్సిపాలిటీ, వార్త మిర్రర్ నవంబర్ 02: నిన్న మునుగోడు నియోజకవర్గంలో ఎలక్షన్ల ప్రచారంలో బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ కాన్వాయ్ పై మరియు కార్యకర్తలపై టిఆర్ఎస్ గుండాల దాడి నిరసిస్తూ ఈరోజు దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి ఆధ్వర్యంలో గండి మైసమ్మ చౌరస్తాలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరం బిజెపి దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు ఏ మల్లేష్ యాదవ్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్స్ మల్లారెడ్డి మాట్లాడుతూ బిజెపికి వస్తున్న ఆదరణను ఓర్వలేక టిఆర్ఎస్ రౌడీలను పెట్టి బిజెపి పై దాడి చేయించడం భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు రాబోయే రోజుల్లో బిజెపి తెలంగాణలో అధికారం రావడం ఖాయమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొంపల్లి కౌన్సిలర్ రాజిరెడ్డి, జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, కొంపల్లి మున్సిపల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, జి మల్లారెడ్డి, మున్సిపల్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ యాదవ్, ఆర్ నరసింహచారి, ప్రభాకరరెడ్డి,సీతారా రెడ్డి ,యువ మోర్చా అధ్యక్షులు ఆకుల విజయ సాయి కిసాన్ మోర్చా అధ్యక్షులు జంగారెడ్డి కే మురళీధర్ శ్రీనివాస్ యాదవ్ హనుమంతు యాదవ్ సాయి యాదవ్ సదానందం మరియు తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జోడో యాత్ర లో నాలుగు వేల మంది కార్యకర్తలతో కలిసి వెళ్లి స్వాగతం పలికిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 02 : భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో భాగంగా నెక్లెస్ రోడ్ లో నిర్వహించిన బహిరంగ సభకు సంఘిభావంగా కుత్బుల్లాపూర్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సుమారు నాలుగు వేల మంది కార్యకర్తలతో కలిసి వెళ్లి స్వాగతం పలికిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మి, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సదానందం,బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, మాజీ కౌన్సిలర్ వరమ్మ, యువజన కాంగ్రెస్ నాయకులు మద్దికుంట నవీన్ రెడ్డి, మైనారిటీ నాయకులు చాంద్ పాషా, 126 డివిజన్ మెంబెర్షిప్ ఇంచార్జ్ గడ్డమీది భరత్ గౌడ్, 129 డివిజన్ మెంబెర్షిప్ ఇంచార్జ్ నీలి రహ్మతుల్లా,వొమ్ముగుడెం రాజిరెడ్డి,మాధవ రెడ్డి,మిద్దెల సీతారాం రెడ్డి, ఫాతిమా,అనిత, ఆదిరెడ్డి నిశాంత్ రెడ్డి,అర్కల విజయ్ గౌడ్,జక్కుల మల్లేష్,కుమార్ యాదవ్, నర్సింగ్, శ్రీకాంత్,సిరిగల్ల బాబు, కొత్తపేట శ్రీనివాస్, పోషి మహేష్,బైండ్ల దయానంద్, చింతకింది సురేష్,రేవంత్ యువసేన అధ్యక్షుడు గూడ ప్రవీణ్ గౌడ్,దినేష్,పాల్,ఎన్ఎస్ యుఐ నాయకులు రాజశేకర్,బండి సాయి,యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తుల చిరంజీవి, దోర అరుణ్,కమ్మెట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టీం కు ఎంపికైన విజయ్ నాయక్ కు క్రికెట్ కిట్టు అందజేసిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం చరికొండ గ్రామ పంచాయతీ బోయిన్ గుట్ట తండాకు చెందిన నేనావత్ విజయ్ కు జిల్లా స్థాయి క్రికెట్ టీం కు ఎంపిక కావడం జరిగింది. ఈ విష యం తెలుసున్న బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి క్రికెట్ కిట్టు విజయ్ కు కడ్తాల్ మండల కేంద్రం లో అందజేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ క్రీడాకారులు ఎప్పుడు అందుబాటులో ఉంటానని,క్రీడాకారులు గ్రామ నికి మం చి పేరు తీసుకోరావాలాని కోరారు. ఈ కార్యక్రమం లో కడ్తాల్ జడ్పీటీసీ దశరథ్ నాయ క్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, కర్కాల్ పహాడ్ ఎంపీటీసీ లచ్చిరాం నాయుక్, రైతు సమన్వయ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ముద్విన్ సర్పంచ్ యాదయ్య, టిఆర్ఎస్వి



విద్యార్థి విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, అంజి నాయక్, మధారం మహేష్, వినోద్ నాయక్, రాజా, జగన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



## తనలోని మానవత్వాన్ని చాటుకున్న అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్

### డ్రైవర్ కి కన్నీటితో వీడ్కోలు పలికిన వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి కోనాపూర్ గ్రామంలో ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ డ్రైవర్ ఇస్లావత్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకోని కుమార్ భౌతికయాన్ని సందర్శించి పూలమాలతో నివాళి అర్పించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. కుమార్ ఎక్కడ ఉన్న వారి ఆత్మ శాంతించాలని ఆ భగవంతుని వేడుకుంటున్న అని అన్నారు. ఈకార్యక్రమంలో అమనగల్ రైతుబంధు సమితి నిట్ట నారాయణ గారు, అమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్,ఎంపీటీసీలు కుమార్,సరిత పంతు,సర్పంచ్ శ్రీను నాయక్, కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య,అమనగల్ టీఆరెఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి,ఖాలీల్, పరమేష్, అల్లాజీ, వెంకటేష్, భాస్కర్,కిరణ్,యాదయ్య,మహేష్,నరేందర్, కృష్ణ, రమేష్, శంకర్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు

# 119 మంది విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా క్రీడా దుస్తులు

## తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్తా మిర్రర్ నవంబర్ 2 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన సొంత ట్రస్ట్ అయినటువంటి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 119 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించారు.అనివార్య కారణాల వలన వారు రాలేకపోవడం చేత ఈ కార్యక్రమాన్ని ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ ద్వారా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ రాంపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 63 మంది కుటుంబాలకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలియజేసారు.అలాగే విద్యార్థులు మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థానాలలో వుండాలని తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు గొప్ప పేరు తీసుకరావాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఉప్పల వెంకటేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి,ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి,విద్యా కమిటీ చైర్మెన్ కృష్ణ,రెండు పాఠశాల



ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మరియు అనిత,మాజీ సర్పంచ్ యాదయ్య,వార్డ్ మెంబర్ జానయ్య,ఆదర్శ యూత్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,పాఠశాల యాజమాన్యం మరియు యువకులు నరసింహ ,వినోద్,శివ తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి 2 గంటలకి అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 02 : మెట్పల్లి పట్టణంలోని సురక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాధిక అను మహిళకి చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఏబి పాజిటివ్ రక్తం కుటుంబ సభ్యులు రాత్రి 11 గంటల నుండి డోనర్ కోసం వెతుకుతూ ఉండగా పాషా(గాజులపేట) రాత్రి 12:30 గంటలకు ఉదయ్ కుమార్ మరియు మైనారిటీ నాయకుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా కి సమాచారం తెలుపగా కోరుట్ల పట్టణంలోని వీర సేన యూత్ సభ్యుడు మిట్టపెల్లి రిత్విక్ కి ఫోన్ చెయ్యగా రిత్విక్ వెంటనె స్పందించి అర్ధరాత్రి 2 గంటలకి బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రాత్రి 2 గంటలకి బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేసిన రిత్విక్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, యూత్ సభ్యులు, మైనారిటీ నాయకులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## పద్మశాలీల సత్తా చాటడానికి బిజెపికి ఓటు వెయ్యండి : సురపిల్లి శివాజీ



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 02 : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సురపల్లి శివాజీ మాట్లాడుతూ మునుగోడు చేనేత కార్మికులందరికీ, కుల బాంధవులందరికీ నాయొక్క నమస్కారాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా రాష్ట్ర జనాభాలో 10 శాతం ఉన్న పద్మశాలీలకు 15 వేల కోట్ల రూపాయలు ఇవ్వకుండా దళితులకు దళిత బంధు గిరిజనులకు గిరిజన బంద్ రైతులకు రైతుబంధు గొల్ల వాళ్లకు గొర్రెలు మత్స్యకారులకు చేపలు గౌ డ వాలకు నీరా దుకాణలు ఇలా, అందరికీ పెట్టిన ప్రభుత్వం చేనేతలను చిన్న చూపు చూస్తున్న కనువిప్పు కలిగించడానికి చేనేత సంఘాల ఆస్తులు కాపాడుకోవడానికి మనకు రావాల్సిన న్యాయమైన వాటాన్ని తగ్గించుకోవడానికి ఈఎన్నిక మంచి అవకాశం పద్మశాలీల సత్తా చాటడానికి బిజెపికి ఓటు వేసి అధికార పార్టీకి మనమేంటో తెలియజేయాల్సిన అవసరం పద్మశాలీల అందరి పైన ఉంది పద్మశాలీల భవిష్యత్తుకు ఎన్నిక మలుపు కావాలి బిజెపికి ఓటు వేసి లో కరోనాకాలంలో సాయం చేసిన రాజగోపాల్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకోవాలి అవసరం వచ్చింది కాబట్టి బిజెపికి ఓటేద్దాం మునుగోడును అభివృద్ధి పథంలో నడిపిద్దాం అని అందర్నీ పేరు పేరునా విజ్ఞప్తి చేశారు

## రేపు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యుత్ సమస్యలు పరిష్కారం నర్సింహారెడ్డి ఈ ఆపరేషన్ జీడిమెట్ల



జీడిమెట్ల, వార్త మిర్రర్ నవంబర్ 02: ప్రియమైన విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి..రేపు అనగా తేదీ 03-11-2022 ఉదయం 10 గంటల 30 నిమిషాలకు జీడిమెట్ల విద్యుత్ సబ్ స్టేషన్ లో వినియోగదారుల దినోత్సవం జరుపుతున్నారు...కావున విద్యుత్ వినియోగదారులు, బిల్లింగ్ సమస్యలు మరియు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కారం చూపడం జరుగుతోంది, కావున వినియోగదారులు హాజరు కావాలని కోరుతూ నర్సింహారెడ్డి డి ఈ ఆపరేషన్ జీడిమెట్ల.



## ఎంపీడీవో మహమ్మద్ పారుక్ హుస్సేన్ సన్మానించిన ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయక్ బదిలీ సన్మాన మహోత్సవం

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం ఎంపీడీవో మహమ్మద్ ఫారుఖ్ హుస్సేన్ మాడుగుల నుంచి ఆమనగల్ మండలానికి బదిలీ అయిన సందర్భంగా మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో బదిలీ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోఎంపీడీవో కి మాడుగుల మాజీ ఎంపీపీ జర్పుల జైపాల్ నాయక్ పూలమాలవేసి శాలువాతో సన్మానించి ఫోటో జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎంపిపి పద్మా రెడ్డి, మాజీ ఎంపీపీ జర్పుల జైపాల్ నాయక్, సుద్ధపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్ గౌడ్ ,టిఆర్ఎస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్, టిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు విష్ణు,గుడి తండా సర్పంచ్ స్వప్న సురేష్ నాయక్, ఉప సర్పంచ్ జైపాల్ నాయక్ మరియు అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది



## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

తలకొండపల్లి వార్తా మిర్రర్ నవంబర్ 2 : తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామం లో ఇటీవల మరణించిన నిరుపేద కుటుంబమైన మీసాల లక్ష్మయ్య గ్రామ సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఇన్ఫర్మేషన్ ఇవ్వడం జరిగింది వాళ్ళ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం వాళ్ల భార్య మీసాల లక్ష్మమ్మ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్ రెడ్డి వీరన్న పల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్ గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ మేక భారత్ రెడ్డి బోయ కిషన్ మిన్నాల వినయ్ ఆర్ లక్ష్మణ్ గ్రామ పెద్దలు కుమారస్వామి మోహన్ రెడ్డి మీసాల పెంటయ్య మీసాల మహేష్ మీసాల మైసయ్య పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తని పరామర్శిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

యాదాద్రి వార్త మిర్రర్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి మలక్ పేట్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పుల్లెంల గ్రామానికి చెందిన శ్ ముక్కాముల రమేశ్ యాదవ్ ను పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాజీ ఎమ్మెల్యే ప్రసాద్



## బిజెపి గుండాలకు ఓటుతోనే సమాధానం చెబుదాం

### టిఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు మండలం పలివెల గ్రామంలో బిజెపి గుండాల చేతిలో గాయపడ్డ టిఆర్ఎస్ కార్యకర్తలను టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. పలివెల గ్రామ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కృష్ణమోహన్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్‌సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ కృష్ణ మోహన్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తంగడపల్లి శ్రీధర్ సగర, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్క సురేష్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, ప్రధాన కార్యదర్శి గౌని సాయికుమార్ పాల్గొన్నారు



## తహాశీల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం,రైతు సంఘం నాయకులు

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మండల కేంద్రంలో అదనపు ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ,అవిశెట్టి శంకరయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు వారు మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో ని భువనగిరి రోడ్ కి గల ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సరైన భూమి, నీరు వంటి వసతులు లేక పోవడం వల్ల రైతులందరూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతియేడాది మాదిరిగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేసి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు. తప్పకుండా అదనంగా మార్కెట్ యార్డ్ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు నర్సింహ, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కూరెళ్ళ శ్రీను ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని దహనం చేసిన బిజెపి నేతలు

చిట్యాల వార్తా మిర్రర్: మునుగోడు నియోజకవర్గం పలివెల గ్రామంలో బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేంద్ర పై తెరాస నేతలు చేసిన దాడిని నిరసిస్తూ చిట్యాల పట్టణం కేంద్రంలో బిజెపి పట్టణాధ్యక్షుడు కూరేళ్ల శ్రీను ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని దహనం చేయడం జరిగింది అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, దళిత మోర్చా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, నియోజకవర్గ కిసాన్ మోర్చా కన్వీనర్ జిట్ట కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు పాల రవి వర్మ ,మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షుడు సలీం, సీనియర్ నాయకులు చుంచ శ్రీను, విష్ణు ,సతీష్ తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట ఐ.పి.సి.చర్చ్ సీనియర్ పాస్టర్ ఇంజమూరి గబ్రియేల్‌కు మాతృవియోగం పారమర్శించిన బిషప్ డా దుర్గం ప్రభాకర్

### చార్లెట్ హెూం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు

హుజూర్ నగర్ అక్టోబర్ 2 వార్త ప్రతినిధి : హుజూర్ నగర్ మండల కేంద్రంలోని లింగగిరి గ్రామం లో సూర్యాపేట ఐ. పి. సి.చర్చ్ సీనియర్ పాస్టర్ ఇంజమూరి గబ్రియేల్ తల్లి సువార్తమ్మ (94) అకాల మరణం కాగా ఈ రోజు బుధవారంతన సొంత గ్రామం తన నివాసంలో ప్రార్ధివ దేహానికి పూల మాల వేసి వారి కుటుంబంను ఓదార్చి, ప్రార్ధించి, పరామర్శించిన సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్ వారు సువార్తమ్మ గూర్చి మాట్లాడుతూ సుదీర్ఘ కాలం జీవించిందని,నిత్యం క్రైస్తవులకు, పాస్టర్స్ కు, అందుబాటులో ఉండి ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరిని ప్రేమతో చేర్చుకొని గొప్ప పరిచర్య చేసేదని, అనేకులకు సువార్త ను అందించేదని,తను లేని వార్త కుటుంబనికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో చార్లెట్ హెూం వ్యవస్థపాక అధ్యక్షులు జాటోత్ దేవిడ్క్ రాజు,పాస్టర్ పి. వి.బోయజ్ , పాస్టర్ ధరవత్ శాంసన్ నాయక్, బానోత్ సుధాకర్, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఈటల రాజేందర్ పై టిఆర్ఎస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్



ఆల్విన్ కాలనీ, వార్త మిర్రర్ నవంబర్ 02 : ఆల్విన్ కాలనీ డివిజన్ బిజెపి అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిన్న మునుగోడులో ఉప ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న హుజరాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్ మరియు వారి సతీమణి ఈటల రాణి అలాగే బిజెపి నాయకుల పైన టిఆర్ఎస్ నాయకులు చేసిన భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తూ టిఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను ఆల్విన్ కాలనీ డివిజన్లో కేపిల్ చౌరస్తానందు దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ రవీందర్ రావు లతో కలిసి పాల్గొన్న బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కో ఆర్డినేటర్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఈటల రాజేందర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాల్సింది పోయి మునుగోడు ఉప ఎన్నికలలో ఓడిపోతామన్న అసహనంతో టిఆర్ఎస్ నాయకులు బిజెపి నాయకుల పైన భౌతిక దాడులకు దిగుతున్నారన్నారు, కానీ బిజెపి ప్రజాస్వామ్యయుతంగా మునుగోడు ఎన్నికలలో గెలవాలనుకుంటుంది కాబట్టే ఓపికతో దాడులను ఎదుర్కొనీ అంబేద్కర్ ఇచ్చిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుంది అన్నారు. ఒక ఎమ్మెల్సీ పల్లారేజేశ్వర్ రెడ్డి, ఒక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారి అనుచరులతో ఈ విధమైనటువంటి భౌతిక దాడులు చెయ్యడం దుర్మార్గం అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేక ప్రజలందరూ పెద్ది సుదర్శన్ రెడ్డి పై తీవ్ర అసహనంతో ఉన్నారని అన్నారు. వాళ్ళ నియోజకవర్గంలో సరిగ్గా అభివృద్ధి చేయలేని ఎమ్మెల్యేలు మునుగోడులో అభివృద్ధి గురించి మాట్లాడితే చాలా విడ్డూరంగా ఉందన్నారు. అందుకే మునుగోడు ప్రజలు తెరాస నాయకులకు బుద్ధి చెప్తారు అన్నారు, తప్పకుండా మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నాడని దిమ్మ వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాంరెడ్డి, శ్రీనివాస్ రఘు, రమేష్,అనిత, కవిత, కల్పన, రవీందర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి,శివాజీ, రామకృష్ణ,కిరణ్ ,నర్సింహ రెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పడిదెల రవి మాదిగ పుట్టినరోజు వేడుకలు

సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదెల రవి మాదిగ పుట్టినరోజు జరుపుకుంటున్న అటువంటి హుజూర్నగర్ నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తలతో బుధవారం హుజూర్నగర్ టౌన్ హాల్ నందు పుట్టినరోజు కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రావూరు విజయభాస్కర్ మాదిగ రాష్ట్ర నాయకులు పిడమర్తి వెంకటనారాయణ మాదిగ హుజూర్నగర్ మండల అధ్యక్షుడు పాపట్ల రమేష్ మాదిగ గరిడేపల్లి మండల అధ్యక్షుడు మిద్దె వెంకటయ్య మాదిగ మేళ్లచెరువు మండల అధ్యక్షుడు కుక్కల సుధాకర్ మాదిగ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు కాటమయ్య మాదిగ మేదర సత్యనారాయణ రావూరి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని బహిరంగంగా ఉరితీయాలి

కల్వకుర్తి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తెలంగాణ మాల మహానాడు నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి ఆర్ అండ్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ముఖ్య నాయకులు సమావేశం కల్వకుర్తి మండల అధ్యక్షుడు బీస బాలరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ప్రపంచ మేధావిఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అనగారిన వర్గాల కోసం మహిళల కోసం ఈరోజు భారతదేశంలో ఓటు హక్కు కల్పించి ప్రజలను చైతన్యవంతులు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాలను కూలుస్తున్నారంటే తను రాసిన రాజ్యాంగం ఎంత గొప్పదో అర్థమవుతుంది రాజ్యాంగబలాలు ప్రతి ఇంటికి అందుతున్న ఇలాంటిఇలాంటి మనువాదుల వలన అంబేద్కర్ దళిత సామాజిక వర్గానికి పరిమితం అయిపోతుంది అతను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం ఒక మంచి రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన మహా నాయకుడు ఇలాంటి నాయకుడు విగ్రహాలను కొలిస్తే దేశవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నాం మహిళా విభాగమ జిల్లా నాయకురాలు కనుక భారతి మాట్లాడుతూ మాట్లాడుతూఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం భారతదేశంలో లేకుంటే మహిళలకు రక్షణ మహిళలకు చదువు మహిళలకు ఓటు హక్కు మహిళలకు రిజర్వేషన్ కలిగి ఉండ పోవు విగ్రహాలు కులుస్తున్నారంటే మహిళలను కించపరుస్తున్నట్టేఅంబేద్కర్ విగ్రహాలను కూల్చిన మనువాదులకు చెంపపెట్టుగా చెబుతున్నాము అంబేద్కర్ ఒక దళితులకే కాదు బడుగు బలహీన వర్గాలకు ఎల్లలేని సేవలు చేసిన నాయకుడు ప్రపంచ నాయకుడు అంబేద్కర్



విగ్రహాల ధ్వంసం చేస్తే రాష్ట్రంలో దేశంలో మహిళలంతా ఏకమై తగిన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం కల్వకుర్తి పట్టణ అధ్యక్షురాలు ఝాన్సీ మాట్లాడుతూ ఈరోజు దేశంలో గాని రాష్ట్రంలో మహిళలు స్వేచ్ఛగా తిరుగుతున్నారంటే అది భారత రాజ్యాంగం అని గుర్తుపెట్టుకోవాలి భారత రాజ్యాంగం ఏ లేకుంటే ఒంటింటికే పరిమితమైపోయే వాళ్ళముమీకు దమ్ముంటే మాపై చూపండి మీ ఆగ్రహాన్ని కానీ విగ్రహాల జోలికొస్తే మాత్రం తన్ని తరిమే పరిస్థితి తెచ్చుకోకండి ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సామ బాలరాజ్ కల్వకుర్తి పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు ఏనుగొండ నవ్య శ్రీ, పట్టణ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పేరుమల్ల అలివేలు మంగ, కల్వకుర్తి పట్టణ మహిళ ప్రచార కార్యదర్శులు పేరుమల్ల పావని, కల్వకుర్తి తాలూకా కార్యదర్శి గోరటి మురళి, పంజిగుల గ్రామ అధ్యక్షులు జక్కుల శేఖర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి క్రికెట్ టీం కు ఎంపికైన విజయ్‌నాయక్‌కు క్రికెట్ కిట్టు అందజేసిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం చరికొండ గ్రామ పంచాయతీ బోయిన్ గుట్ట తండాకు చెందిన నేనావత్ విజయ్ కు జిల్లా స్థాయి క్రికెట్ టీం కు ఎంపిక కావడం జరిగింది. ఈ విషయం తెలుసున్న బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి క్రికెట్ కిట్టు విజయ్ కు కడ్తాల్ మండల కేంద్రం లో అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఎప్పుడు అందుబాటులో ఉంటానని,క్రీడాకారులు గ్రామ నికి మంచి పేరు తీసుకోరావాలాని కోరారు. ఈ కార్యక్రమం లో కడ్తాల్ జడ్పీటీసీ దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప



వెంకటేష్, కర్కాల్ పహాడ్ ఎంపీటీసీ లచ్చిరాం నాయుక్, రైతు సమన్వయ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ముద్విన్ సర్పంచ్ యాదయ్య, టిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, అంజి నాయక్, మధారం మహేష్, వినోద్ నాయక్, రాజా, జగన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ఏఐటియూసి నల్గొండ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు

దేవరకొండ నవంబర్ 02 వార్త మిర్రర్ : నవంబర్ 13వ తేదీన కొండమల్లేపల్లి లో జరిగే ఏఐటియుసి నల్లగొండ జిల్లా పదవ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం దేవరకొండలో జరిగిన హామాలి వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు .కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మారుస్తూ పెట్టుబడిదారుల కొమ్ముకాస్తుందని దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. హమాలి కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించడంలో పాలకులు విఫలమైనారని ఆరోపించారు. హమాలి కార్మికులకు ప్రభుత్వ బీమా సౌకర్యం కల్పించాలని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానం తిప్పికొట్టేందుకు కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నయని దాని వల్ల కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు హామాలి కార్మికులకు రక్షణ చట్టాలు కల్పించి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 10వ తేదీ కొండమల్లే పెల్లి లో జరిగే జిల్లా పదో మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని




జయప్రదం చేయాలని దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి హామాలి యూనియన్ అధ్యక్షుడు నీలా వెంకటయ్య అధ్యక్షత వహించగా ఏఐటియూసి డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జూలూరు వెంకట్ రాములు మండల కార్యదర్శి అలమోని మల్లయ్య,హమాలీ యూనియన్ కార్యదర్శి గోదాసు కృష్ణయ్య, దోమల వెంకటయ్య ,పంగా శ్రీను ,మండే వెంకటయ్య, కడారి శ్రీను, రమేష్ అంజి తదితరులు పాల్గొన్నారు...



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### మొగుళ్ళపల్లి ఎస్సై జాడీ శ్రీధర్

మొగుళ్లపల్లి : వార్త మిర్రర్ : విద్యార్థులు, యువత, ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మొగుళ్లపల్లి ఎస్సై జాడీ శ్రీధర్ అన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలపై బుధవారం ఆయన మండల కేంద్రంలోని కేజీ టు పీజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జాడీ శ్రీధర్ మాట్లాడుతూ.. అపరిచిత ఫోన్ కాల్స్, మెసేజీలకు స్పందించవద్దన్నారు. బ్యాంకుకు సంబంధించిన ఓటీపీ నంబర్లు, పాస్వర్డ్, వ్యక్తిగత ఫోటోలు ఎవరికి షేర్ చేయవద్దని సూచించారు. అదేవిధంగా ఆన్లైన్లో లోన్ అప్లికేషన్ల ద్వారా లోన్స్ ఇప్పిస్తామని చెప్పే లింకులను నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సూచించారు.



## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

దేవరకొండ నవంబర్ 02 వార్త మిర్రర్ : దేవరకొండ నగరంలో నూతన కమిటీనీ ఎన్నుకున్నారు.ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల ఆధ్వర్యంలో నూతన నగర కార్యదర్శిగా ఎల్లమల్ల గోపీచంద్ ను,నగర ఉపకార్యదర్శిగా రమావత్ సిద్దును, మధు, ఉపాధ్యక్షుడిగా సంతోష్,మహేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం భాగంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల్ మాట్లాడుతూ స్థానిక విద్యార్థుల సమస్యలపై హాస్టల్ సమస్యలపై కాలర్ షిప్ లపై తొందరలోనే విద్యార్థులకు న్యాయం జరిగే చూస్తామనీ ఆయన హామీ ఇచ్చారు.



## జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ సేవా కార్యక్రమాలు అమోహం

### జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలో సరికొండ గ్రామపంచాయతీకి చెందిన సింగం రాములు, కర్కల్ పహాడ్ గ్రామపంచాయతికి చెందిన కాసోజు రమణాచారి మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే ఆయా గ్రామాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5000 చొప్పున రెండు కుటుంబాలకు 10,000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు భారతమ్మ నరసింహ గౌడ్ యాదయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య నాయకులు జగన్ శివాజీ కృష్ణయ్య మహేష్ కవితా రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్‌ను పరామర్శించిన టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

యాదాద్రి వార్త మిర్రర్. : హింసకే పాల్పడుతామనే సిద్ధాంతం మీది ఏదైతో ఉందో.. దాన్ని తిప్పికొట్టే శక్తి, సత్తా మాకు ఉంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.. కానీ మధ్యలో నలిగిపోయేది సామాన్యులు. భౌతికాదాడులు సరికాదు. హింస దేనికి పరిష్కారం కాదు. చిల్లర పనులు, మాటలు, ప్రచారాలు బంద్ చేయండి. మీ చిల్లర మాటలతో తెలంగాణలో అగ్గిపెట్టే ప్రయత్నం చేస్తే.. బుద్ధి చెప్పే సత్తా కచ్చితంగా ప్రజలకు కూడా ఉంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. మునుగోడులో పరాభవం తప్పదని తెలిసే అమిత్ షా మీటింగ్ రద్దు చేసుకున్నాడు. జేపీ నడ్డా కూడా రాలేదు. అందుకే మీరు దాడులకు పాల్పడుతున్నారు. బెంగాల్‌లో మీ వల్లే హింస ప్రారంభమైంది. శవాల మీద పేలాలు ఏరుకునే దౌర్భాగ్య సంస్కృతి బీజేపీ పార్టీది. ఈ రాజకీయం బీజేపీకే సాధ్యమైతది. నిన్న పలివెలలో 12 మంది టీఆర్ఎస్ నాయకులను గాయపరిచారు. ఇదే సంస్కృతిని కొనసాగిస్తే మేం తిరగబడక తప్పదు. బుద్ధి చెప్పక తప్పదు. సానుభూతి నాటకాలు మంచిది కాదు అని కేటీఆర్ హెచ్చరించారు.

# ఓటమి భయంతోనే టీఆర్ఎస్ గుండాల దాడులు

### ఈటెల రాజేందర్ పై దాడులను ఖండించిన బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్‌గౌడ్



చిట్యాల : వార్త మిర్రర్ : ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ గుండాలను ఉసిగొల్పి ఈటెల రాజేందర్ పై దాడులు చేయించడానికి కుట్ర పన్నాడని బిజెపి చిట్యాల మండల శాఖ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న ఈటెల కాన్వాయ్ పై టిఆర్ఎస్ గుండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. బిజెపి చిట్యాల మండల శాఖ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ నేతృత్వంలో మండల కేంద్రంలో బిజెపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ నిక్కర్పైనా తెలంగాణ ఉద్యమకారుడు.. ప్రజా గొంతుక..బిజెపి నేతృత్వంలో మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని చేపట్టిన ఈటెల రాజేందర్ ఎదుగుదలను జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి కేసీఆర్ తన గుండాలను ఉసిగొలిపి ప్రచారం చేస్తున్న ఈటెల రాజేందర్ కాన్వాయ్ పై దాడి చేయించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ.. మరో నిజం నవాబుల వ్యవహరిస్తూ..గడీల పాలనకు తెరలేపిన కెసిఆర్ కుటుంబ పాలనను అంతం చేయడమే లక్ష్యంగా ప్రజాస్వామ్య రీతిలో పోరాటం చేస్తూ..ప్రజల అభిమానాలను చూరగొన్న ఈటల రాజేందర్ పై దాడి.. తెలంగాణ ప్రజానీకంపై దాడి చేయించడమేనని ఆయన ఆరోపించారు. ఓటమి భయంతో ఇలాంటి దాడులను చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల అభిమానంతో ఓట్లను రాబట్టుకోవాలే తప్ప.. దాడులు చేస్తే ఓట్లు రావని కెసిఆర్ కు హితవు చెప్పారు. మునుగోడు నియోజకవర్గంలోని పలివేలలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని..ఈటెల రాజేందర్ ను హత్య చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు.

# రాష్ట్రంలో కేసీఆర్ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తాయి

### టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : మునుగోడు లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలందరూ ఆశీర్వదించండి అని గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి,వేయించి అత్యధిక భారీ మెజారిటీ తో గెలిపించాలనికోరారు.టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో దశాబ్దా నుండి పిడిస్తున్న ఫ్లోరైడ్ నివారణకు మిషన్ భగీరథ పథకాన్ని శ్రీకారం చుట్టి రాష్ట్ర వ్యాప్తంగా నల్గొండ జిల్లా తో పాటు ప్రతి మాలమూల గ్రామంలో ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యాన్ని అందజేసిన నాయకుడు అపర భగీరథులు సీఎం కేసీఆర్ అని తెరాస రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణరాష్ట్రంలో అనేకమైన సంక్షేమ పథకాలు అమలు చేసి పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం మధ్యవర్తి లేకుండా నేరుగా ప్రజలకు అందజేస్తూ,ప్రజా క్షేమమే కోసం నిరంతరం శ్రమించే నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు.అత్యధిక మెజారిటీతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిచి మునుగోడు ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.అనేక అభివృద్ధి – సంక్షేమ కార్యక్రమాలతో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అండగాఉండాలని,మునుగోడు లో కార్ గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కోరారు.మునుగోడుసమగ్రాభివృద్ధి జరగాలంటే , కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్ రెడ్డినిగెలిపించాలనిపిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గుమ్మకొండ రాజు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురమళ్ల సుభాష్. చలి చీమల సతీష్. తదితరులు పాల్గొన్నారు

# పాస్టర్ ఇంజమూరి గబ్రియేల్‌కు, పాస్టర్ నిమ్మనగోటి జీవరత్నం ఏలీయా,జాన్ ప్రసాద్‌ల మాతృవియోగం

### సువార్తమ్మ నిమ్మనగోటి రత్నమ్మ ల పార్థివ దేహాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నివాళులర్పించిన పాస్టర్స్ బిషప్ డా దుర్గం ప్రభాకర్ చార్లెట్ హెూం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు



హుజూర్ నగర్ నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి :సూర్యాపేట ఐపిసి చర్చ్ సీనియర్ పాస్టర్ ఇంజమూరి గబ్రియేల్ తల్లి సువార్తమ్మ (94) అకాల మరణం కాగా బుధవారం వారి సొంత గ్రామమైన హుజూర్ నగర్ మండల కేంద్రంలోని లింగగిరి గ్రామం లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్ సువార్తమ్మ ప్రార్థివ దేహానికి పూల మాలలు వేసి వారి కుటుంబంను ఓదార్చి, ప్రార్థించి, పరామర్శించినారు. అనంతరం సూర్యాపేట మండలంలోని కాసరబాద గ్రామం లో పాస్టర్ నిమ్మనగోటి జీవరత్నం ఏలీయా,జాన్ ప్రసాద్ ల మాతృమూర్తి నిమ్మనగోటి రత్నమ్మ ప్రార్థివ దేహానికి పూల మాల వేసి వారి కుటుంబంను ఓదార్చి ప్రార్థించి పరామర్శించినారు. సువార్తమ్మ, రత్నమ్మ ల గురించి దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ ఇరువురు సుదీర్ఘ కాలం జీవించారని క్రైస్తవులకు పాస్టర్స్ కు అందుబాటులో ఉండి ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరిని ప్రేమతో పలకరిస్తూ ఆప్యాయతను పంచే గొప్ప పరిచర్య చేసేదని అనేకులకు దైవ బోధనలను చేసేవారని వారు లేని వార్త కుటుంబాలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో చార్లెట్ హెూం వ్యవస్థపాక అధ్యక్షులు జాటోత్ డేవిడ్ రాజు,పాస్టర్ పి. వి.బోయజ్ , పాస్టర్ ధరవత్ శాంసన్ నాయక్, బానోత్ సుధాకర్, పాస్టర్ యల్క ప్రభాకర్, పాస్టర్ ఆర్ ఆంథోనీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పచ్చళ్ళు తయారీ శిక్షణ కేంద్రంలో పాల్గొన్న జెడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్

### పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా.. సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి



కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా ఏపీవో రాజేశ్వరి మరియు మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు పచ్చళ్ళు తయారీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేటితో శిక్షణ తరగతులు పూర్తి కావడంతో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామీణ అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొని శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. శిక్షణ అనంతరం మహిళలు తయారుచేసిన పచ్చళ్లను స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డిఎంపీటీసీ లచ్చిరాం నాయక్ ఎంపీడీవో రామకృష్ణ సర్పంచులు యాదయ్య లోకేష్ భాగ్యమ్మ జంగయ్య రైతు కోఆర్డినేటర్ వీరయ్య ఏపీడి జంగారెడ్డి ఏపీఎంలు రాజేశ్వరి వెంకటరెడ్డి సీసీలు వి ఓ ఏ లు సీఆర్పీలు వార్డు సభ్యులు బిక్షపతి రామచంద్రయ్య దీపిక యాదగిరి రెడ్డి నాయకులు వెంకటేష్ శీను సురేష్ నాగార్జున్ మహిళా సంఘాల సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు



## రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో పాల్గొన్నా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 02 వార్త మిర్రర్ : భావి భారత ప్రధాని యువనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేవరకొండ నియోజకవర్గం లో ఉన్న ప్రాజెక్టులు. పోడు భూముల సమస్యలు గిరిజన హరిజన బహుజనులు సమస్యలను పరిష్కరించాలని రాహుల్రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో పాల్గొని గాంధీ దృష్టికి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలునాయక్ తీసుకెళ్లడం జరిగింది అలాగే మునుగోడు ఉప ఎన్నికల్లో పార్టీ చేస్తున్న ప్రజల కార్యక్రమం గురించి ర్చించిన బాలు నాయక్



## పై చదువులకు ఆర్థిక సాయం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం కొట్ర గ్రామం లో కొప్పు హర్షవర్ధన్ అనే విద్యార్థి ఒడిశా రాష్ట్రంలోని రోట్కెల్ల యునివర్సిటీ లో .ఎన్ ఐ టి. సీటు సాధించాడు. దీంతో పై చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి తెలియ జేయడం జరిగింది . దీంతో బుధవారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ ద్వారా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు జూలూరి బాలస్వామి, శ్రీనివాస్ యాదవ్, బాల స్వామి, సభ్యులు కొండల్ యాదవ్, నారాయణ, జర్నలిస్టులు నాగరాజు గౌడ్, రవీందర్ యాదవ్ పాల్గొన్నారు

# బిజెపి నాయకులపై కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడ్డాడం సిగ్గుచేటు

## అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి సురేష్




దేవరకొండ నవంబర్ 02 వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి సురేష్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం సాధిస్తున్నాడని సర్వేసంస్థలు, ఇంటలిజెన్స్ రిపోర్టు రావడంతో అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు సంయమనం కోల్పోయి అధికార మదంతో బిజెపి నాయకులపై కార్యకర్తలపై భౌతిక దాడులకు దిగడం సిగ్గుచేటని అన్నారు. నిన్న మునుగోడు మండలంలో ఈటెల రాజేందర్ భార్య జమున సొంత గ్రామమైన పలివెలలో ఆ గ్రామానికి చెందిన ఓటర్లంతా బిజెపికి మద్దతు ప్రకటించడం పట్ల ఆ గ్రామ ఇంచార్జీ గా వ్యవహరిస్తున్న ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి తన అనుచరులతో ఈటెల రాజేందర్ కాన్వాయ్ పై స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్త లపై అధికార మదంతో దాడికి పాల్పడడం జరిగిందని అన్నారు. ఆ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు సైతం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం కనీసం దాడిని ఆపే ప్రయత్నం చేయకపోవడం చూస్తుంటే పోలీసులు పూర్తిగా టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా మారిపోయినట్లుగా తేటతెల్లమైందని అన్నారు. రాజగోపాల్ రెడ్డి గెలుపు ఖాయమైందని ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రం మారబోతుందని అన్నారు. అధికార దాహంతో కల్వకుంట్ల కుటుంబం విర్రవీగుతుందని రాబోయే ఎన్నికలలో ప్రజలంతా టిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు గుండాల అంజయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాజుల మురళి , జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, నగర ప్రధాన కార్యదర్శి సహదేవులు,వస్కుల సుధాకర్ , చిలకరాజు శ్రీను,గంజి హరి,అప్పం అజయ్,పోలగోని గణేష్, అర్థం రమేష్,జింకల రవి వున్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...



# గానుగట్టు బాలాజీ స్వామి దేవాలయం అభివృధి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

### మొదటి విడతగా రెండు లక్షల యాభై వేల రూపాయల విరాళం అందజేత

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని గానుగటు తాండ గ్రామపంచాయతీలోగతనెల ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ప్రజల కోరిక మేరకు గ్రామంలో పర్యటించరు పర్యటనలో భాగంగా గానుగటు బాలాజి స్వామి ఆలయ నిర్మాన అభివృధికి అన్ని విధాలా సహకరించాలని గ్రామస్థులు భక్తులు కోరగా వారి కోరిక మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేం దర్ రెడ్డి ఆలయ అభివృదికి సహకరిచాలని గ్రామస్తులు కోరారు ప్రజల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల విరాళం అందిస్తానని రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. హామీ మేరకు దేవాలయ అభివృద్ధి కోసం మొదటి విడతగా రెండు లక్షల యాభై వేల రూపాయలను ఆలయ నిర్వాహకులకు అందించారు దీంతో ఆలయ నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి కి గ్రామప్రజలు ఆలయ నిర్వాహకులు భక్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

### ఎస్ఐ వి.ప్రదీప్ కుమార్.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన



నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 02/11 : తెలకపల్లి సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అప్రమత్తత అవసరమని స్థానిక ఎస్సై వి ప్రదీప్ కుమార్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని సీ ఎల్ ఆర్ విద్యాసంస్థ లో ప్రిన్సిపల్ మర్యాద ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన తెలకపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్సనల్ లోన్స్ ఇస్తామని ఆన్లైన్ లో వచ్చే మెసేజ్ లకు ఎవరు ప్రలోభ పడరాదని వివిధ రకాల గిఫ్టులు మీకు వచ్చాయని మెసేజ్ ఓటిపి చెప్పండి అని అడిగినప్పుడు ఎవరు కూడా ఓటిపి చెప్పకూడదని ఎస్సై సూచించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆన్లైన్ లో డబ్బులు వేయండి అని అడిగితే ఎవరు కూడా ఆకర్షణకు గురికాకూడదని అన్నారు సైబర్ నేరాల బారిన పడినవారు వెంటనే 1930 , లేదా100 లకు సమాచారం ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం ప్రకాష్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, కానిస్టేబుల్ లు ఆంజనేయులు దశరథం అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు



# తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్ ఆధ్వర్యంలో అంజి పుట్టినరోజు వేడుకలు

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం లో కాళ్ళ అంజి పుట్టినరోజు సందర్భంగా యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేంద్ర కేక్ కట్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోతగల్ల మురళీకృష్ణ మరియు కొప్పు వేణు, గూడెపు ప్రశాంత్, సిద్ది గారి మహేష్, సిద్ది గారి కరుణాకర్, కాళ్ళ మురళి, అబ్బాస్ తదితరులు పాల్గొనడం జరిగింది

# విద్యార్థినిలు ప్రణాళిక బద్ధంగా చదవాలి: జిల్లా విద్యాధికారి గోవిందరాజులు



నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మీర్రర్ 02/11 : తెలకపల్లి విద్యార్థినిలు కష్టంతో కాకుండా ఇష్టంగా ప్రణాళిక బద్ధంగా చదివితే తాము అనుకున్న లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాకొండ గ్రామంలోని కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో విజయం సాధించడానికి ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు ఏదైన కారణం చేత ఇప్పటి వరకు బాగా కష్టపడని విద్యార్థులు రానున్న పరీక్షల నాటికి కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు విద్యార్థులు తాము అనుకున్న మంచి ఫలితాలు రావడానికి ఇప్పటినుండే ప్రణాళికతో కష్టపడి చదివే అలవాటు చేసుకుంటే వచ్చే ఇంటర్, పదవ తరగతి పరీక్షల నాటికి మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిఆర్టి లను ఆదేశించారు.విద్యార్థుల విద్య ప్రమాణాలపై సీఆర్పీలదే పూర్తి బాధ్యత అన్నారు. కేజీబీవీ లో విద్యార్థినిల వసతులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎస్ఓను ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి సతీష్ కుమార్, యస్ఓ హసీనా ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# మెరిసిన గిరిజన ముత్యం వనపర్తి జిల్లాలో ఎంబీబీఎస్ సీటు



చందంపేట నవంబర్ 02 వార్త మిర్రర్ : చందంపేట మండలంలో మారుమూల గ్రామపంచాయతీ యాపలపాయి తండా (రేకుల గడ్డ) గ్రామంలో నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన కేతావత్ జబ్బర్ కుమారుడు కేతావత్ ఉదయ్ కుమార్ కి వనపర్తి ప్రభుత్వ కళాశాలలో ఎంబీబీఎస్ సీటును సాధించారు. కేతావత్ ఉదయ్ కుమార్ తల్లిదండ్రులు తమ కుమారుడు రాష్ట్రస్థాయిలో ఎంపీ కావడం చాలా సంతోషంగా ఉంది అని వారి తల్లిదండ్రులు సమానదాన్ని వ్యక్తం చేశారు.. రాబోవు రోజులలో ఈ అవకాశం సద్వినియోగం చేసుకొన గ్రామంలో పలువురికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని తల్లిదండ్రులు దీవించారు.

# తెలకపల్లిలో ఘనంగా గోపాష్టమి వేడుకలు



నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 02/11 : తెలకపల్లి మండల కేంద్రం లో నిన్న, శ్రీకృష్ణ పరమాత్ముడు గోవులను కాచి, గో కాపరిగా మారిన దివ్యమైన రోజు, గోపాష్టమి పురస్కరించుకొని, శ్రీ భ్రమరాంబ ఆలయం వద్ద గోపూజ కార్యక్రమమ్ విశ్వ హిందూ పరిషద్ తెలకపల్లి ప్రఖండ వారి ఆద్వర్యం లో, నిర్వహించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమం లో గోవులకు షోడశోప చార పూజలు చేసి, గో మాత ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమం అనంతరం భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి, గ్రామ పెద్దలందరికీ, మాతృమూర్తులు అందరికీ, గోరక్షకులు, పూరి పర్వతాలు , ఎత్తపు హనుమంతు గార్లకు, హనుమాన్ మాల భక్తజన బృందం గురు స్వాములు రాజు స్వామి, నిరంజన్ స్వామి, రమేష్ స్వామి అల్లం స్వామి, మరియు మిగతా స్వాములు అందరికీ, మరియు విశ్వహిందూ పరిషత్ కార్యక్రమం నిర్వాహకులు: కార్యదర్శి శివకృష్ణ , కోశాధికారి రాజేష్ . మరియు ఆలయ నిర్వాహకులు పవన్ విజయలక్ష్మి గార్లకు, భజన మండలి సభ్యులు సరస్వతీ శ్రీదేవి , పుష్పమ్మ , గౌరమ్మ , ఉమాపతి , శ్రీనివాసులు , మామిళ్ళపల్లి యాదయ్య . అందరికీ పేరుపేరునా, విశ్వహిందూ పరిషత్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# ముడుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం

### బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి




ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి మాట్లాడుతూ మునిగోడులో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని పేర్కొన్నారు



# చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం రాగాయిపల్లి గ్రామంలో మెండే కొండల్ కుమార్తె మరియు కుమారుని నూతన పుట్టు వస్త్రలంకరణ మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, వెల్దండ మాజీ ఎంపీపీ వెంకటేష్ గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ నాగుల్ నాయక్, తలకొండపల్లి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, ఆమనగల్లు టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్యదర్శి వద్దేమోని శివకుమార్, వరికుప్పల రాజశేఖర్ ,బన్నే శేఖర్ ,సతీష్ ,సుమన్ నాయక్, వినోద్, నాగిరెడ్డి రేకంటి గిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు



# గురుకుల విద్యార్థుల కోసం మంచినీటి ట్యాంకు ఏర్పాటు

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 2 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తిలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో నూతన వాటర్ ప్లాంటు కొరకు 1,50,000 రూపాయలతో ఏర్పాటు చేశారు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కోసం నేను ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాలలో 750 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల బృందం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు ,గణేష్ ,హసన్ ,షఫీ ,శేఖర్ ,శివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బుస్సా నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మేళ్లచెరువు పోలీసులు

### సొంత పొలంలో నీళ్లు పెట్టడానికి వెళ్లిన వారిపై దాడి



హుజూర్ నగర్ నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు గ్రామానికి చెందిన బుస్సా నాగమణి తోకల శ్రీను మన్నేపల్లి మల్లయ్య బుధవారం ఉదయం 5:30 గం.ల సమయంలో మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని తమ పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్ళగా అన్నే పొంగు రాజేష్,అన్నే పొంగు అబ్బాసు అలియాస్ ఉపేందర్ సైదులు, వినోద్ , కరుణాకర్ మరి కొంతమంది భౌతికంగా దాడి చేసినారని ట్రాక్టర్లతో వచ్చి వారి వద్ద ఉన్న రాళ్లు కర్రలతో వారిని వెంటాడి దాడి చేయడం జరిగిందని నాగమణి చెయ్యి తోకల శ్రీనుకు తలపై బలమైన గాయం మన్నెం శీనుకు దెబ్బలు తగిలినట్లు బుస్సా నాగమణి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేళ్లచెరువు పోలీసులు తెలిపారు.

# అభివృద్ధిని. కోరుకునే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయండి

### జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలామెట్ల శ్రీహరి



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఓటరు మహాశయులారా మునుగోడు అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలి మన గ్రామాలని అభివృద్ధి చేసుకోవాలి మన రోడ్లు బాగు చేసుకోవాలి అభివృద్ధి పనులు జరగాలంటే ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయండి



# విద్యార్థులకు యోగా శిక్షణ

హుజూర్ నగర్ నవంబర్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని వాగ్దేవి పాఠశాల నందు విద్యార్థుల చేత బుధవారం యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అనంతరం వాగ్దేవి పాఠశాలల యాజమాన్యం జ్యోతి బాబు, గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే మెడిటేషన్ నేర్పించడం వలన వారికి చదువుపై ఆసక్తి పెరిగి ఉన్నతంగా ఆలోచించి విద్యను అభ్యసించగలరన్నారు.



# ట్విట్టరీలకు 'కూ' బంపర్ ఆఫర్

ప్రజల అభిప్రాయాలను వెల్లడించే సోషల్ మీడియా వేదికల్లో ఒకటి ట్విట్టర్.. అది ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు.. టెస్లా సీఈవో ఎలన్‌మస్క్.. సొంతమైంది. ఈ తరుణంలో ట్విట్టర్‌కు ప్రత్యామ్నాయంగా భావిస్తున్న దేశీయ సోషల్ మీడియా యాప్ 'కూ' యాప్.. ట్విట్టరీలకు బంపర్ ఆఫర్ ఇచ్చింది. ఉచితంగా సేవలందిస్తామని ప్రకటించింది.సబ్‌స్క్రిప్షన్లతో ఇన్‌కం పెంచుకోవాలని తల పెట్టాడు ఎలన్ మస్క్. అందుకోసం ట్విట్టర్ బ్లూ టిక్. . వెరిఫికేషన్ బ్యాడ్జ్ ఉన్న ఖాతాలు.. ఈ ఖాతాలకు సబ్‌స్క్రిప్షన్ పెట్టి.. నెలకు 20 డాలర్లు.. అంటే మన కరెన్సీలో అక్షరాలా రూ.1600 సబ్‌స్క్రిప్షన్ ఫీజు వసూలు చేయ సంకల్పించినట్లు వార్తలొచ్చాయి. ఎలన్‌మస్క్ ట్విట్టర్ బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్ వార్త సోషల్ మీడియాలో వైరలవుతున్నది.ఈ తరుణంలో దేశీయ ట్విట్టర్‌గా పరిగణిస్తున్న 'కూ' యాప్.. ట్విట్టరీలకు బంపరాఫర్ ఇచ్చింది. ఉచితంగా సేవలందిస్తామని సంస్థ కో-ఫౌండర్ కం సీఈవో అప్రమేయ రాధాకృష్ణ ట్వీట్ చేశారు. ట్విట్టరీలను తక్షణం 'కూ' యాప్‌లోకి మారండి అనే సంకేతమిస్తూ .. చ%హాఉఎష్ట్రశీఖశీశీ%' అనే హ్యాష్‌టాగ్ జత చేశారు.బ్లూటిక్ ఖాతాల సబ్‌స్క్రిప్షన్‌తో ఆదాయం పెంచుకోవాలని చూస్తున్న ఎలన్‌మస్క్ యోచనను తమ యాప్ విస్తరణకు అనుకూలంగా మార్చుకోవాలని కూ భావిస్తున్నట్లు తలుస్తున్నది. ప్రధాని నరేంద్రమోదీ ఆత్మ నిర్భర్ భారత్ పిలుపు మేరకు 2020లో 'కూ' యాప్ ఏర్పాటైంది.



## బంగారానికి భలే గిరాకీ.. జూలై-సెప్టెంబర్‌లో పెరిగిన డిమాండ్

దేశంలో బంగారం డిమాండ్ కరోనాకు ముందున్న స్థాయికి చేరింది. ఈ ఏడాది జూలై-సెప్టెంబర్ త్రైమాసికం (క్యూ3)లో 191.7 టన్నులుగా నమోదైంది. నిరుడు ఇదే వ్యవధిలో 168 టన్నులుగానే ఉన్నట్టు ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) తమ తాజా నివేదిక 'గోల్డ్ డిమాండ్ ట్రెండ్స్ క్యూ3-2022'లో తెలియజేసింది. దీంతో వార్షిక వృద్ధిరేటు 14 శాతంగా ఉన్నది.559 టన్నుల దిగుమతిఈ ఏడాది తొలి 9 నెలల్లో (జనవరి-సెప్టెంబర్) దేశంలోకి 559 టన్నుల పసిడి దిగుమతి అయినట్టు డబ్ల్యూజీసీ ఇండియా ప్రాంతీయ సీఈవో సోమసుందరం పీఆర్ తెలిపారు. అయితే గత ఏడాది మొత్తంగా దేశంలోకి 1,003 టన్నుల బంగారం దిగుమతి అయ్యిందని వెల్లడించారు. ఈ క్రమంలోనే ప్రస్తుత మార్కెట్ సెంటిమెంట్‌నుబట్టి నిరుడు కంటే ఈ ఏడాది ఎక్కువగా దిగుమతి కాకపోవచ్చని అభిప్రాయపడ్డారు. దాదాపు 750-800 టన్నుల దిగుమతులు జరగవచ్చని అంచనా వేశారు. ఈ జూలై-సెప్టెంబర్‌లో విలువపరంగా 19 శాతం పెరిగిన గోల్డ్ డిమాండ్. రూ.85,010 కోట్లకు చేరిక. నిరుడు రూ.71,630 కోట్లుగానే నమోదు. దేశంలో మొత్తం నగల డిమాండ్ 17 శాతం ఎగిసి 146.2 టన్నులకు. గత ఏడాది 125.1 టన్నులే. విలువపరంగా రూ.53,330 కోట్ల నుంచి రూ.64,860 కోట్లకు వృద్ధి క్యూ3లో దేశంలో 16 టన్నుల గోల్డ్ రీసైక్లింగ్. నిరుడు ఇదే వ్యవధిలో 20.7 టన్నులు.10 గ్రాముల బంగారం సగటు ధర రూ.44,351. దేశంలో గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ డిమాండ్ 45.4 టన్నులకు పెరిగి రూ.20,150 కోట్లకు చేరిక దేశంలో బంగారం కడ్డీలు, నాణేలకు డిమాండ్ నిరుడుతో చూస్తే 6 శాతం పెరిగి 45.4 టన్నులకు చేరింది. స్టాక్ మార్కెట్ల నష్టాల మధ్య రిటైల్ మదుపరులు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు.ఆర్బీఐ దగ్గర 785 టన్నులురిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వద్ద బంగారం నిల్వలు 785 టన్నులకు చేరినట్టు తాజా నివేదిక తెలియజేసింది. జూలైలో 13 టన్నులు, సెప్టెంబర్‌లో 4 టన్నులు ఆర్బీఐ కొన్నట్టు ఇందులో డబ్ల్యూజీసీ వెల్లడించింది. ఇదిలావుంటే ప్రపంచ గోల్డ్ డిమాండ్ ఈ జూలై-సెప్టెంబర్‌లో 28 శాతం పెరిగి 1,181.5 టన్నులను తాకింది. పెట్టుబడులు మాత్రం 47 శాతం తగ్గాయి. పసిడి ఆధారిత ఈటీఎఫ్‌ల నుంచి ఏకంగా 227 టన్నుల ఉపసంహరణ జరిగింది.ఈ ఏడాది మూడో త్రైమాసికంలో భారతీయ గోల్డ్ డిమాండ్ గతంతో పోల్చితే 14 శాతం ఎగిసి 191.7 టన్నులకు చేరింది. పసిడి వినియోగదారులు కొనుగోళ్లకు ప్రాధాన్యతనిచ్చారు. దీంతో కరోనాకు ముందున్న స్థాయికి మళ్లీ మార్కెట్‌లో గోల్డ్ డిమాండ్ వెళ్లింది. రుణ లభ్యత పెరగడం, నగరాలు-పట్టణాలు-గ్రామాల్లో కొనుగోళ్లు పుంజుకోవడం కలిసొచ్చింది.

# మారుతి సరికొత్త రికార్డు.. 2.5 కోట్లు దాటిన కార్ల ఉత్పత్తి

దేశంలోకెల్లా అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ( %మీుతీబీఱ ాబఓబఎఱ% ) మరో రికార్డు సొంతం చేసుకుంది. దేశంలో కార్ల ఉత్పత్తి మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 2.5 కోట్ల కార్లను ఉత్పత్తి చేసినట్లు బుధవారం తెలిపింది. 1983 డిసెంబర్ నుంచి హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో ఉత్పత్తి ప్రారంభించింది. ప్రొడక్షన్ ప్రారంభించిన పుష్కర కాలానికి అంటే 1994 మార్చి నాటికి పది లక్షల కార్లు తయారు చేసింది.2011 మార్చిలో కోటి, 2018 జూలైలో 2 కోట్ల కార్ల ఉత్పత్తి లక్ష్యాన్ని మారుతి సుజుకి అధిగమించింది. హర్యానాలోని గుర్‌గ్రామ్‌లో తొలి ప్రొడక్షన్ యూనిట్ ప్రారంభించిన మారుతి సుజుకి.. ఇప్పుడు గురుగ్రామ్, మనేసార్ యూనిట్ల నుంచి ఏటా 15 లక్షల కార్ల ఉత్పత్తి సామర్థ్యం పెంచుకున్నది.సుమారు 100 దేశాలకు కార్లను ఎగుమతి చేస్తున్నది మారుతి సుజుకి. దేశీయ మార్కెట్‌లో 16 మోడల్స్ కార్లను విక్రయిస్తున్నది. 'భారతీయులతో 40 ఏండ్ల భాగస్వామ్యానికి 2022 గుర్తుగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉంది. 2.5 కోట్ల కార్ల ఉత్పత్తి.. భారతీయులతో భాగస్వామ్యం, వారి పట్ల తమకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం' అని మారుతి సుజుకి మేనేజింగ్ డైరెక్టర్ కం సీఈవో హిషాచీ తకైచీ పేర్కొన్నారు.ఇక ముందు మార్కెట్‌లోకి కొత్త మోడల్ కార్లను ప్రవేశపెడతామని హిషాచీ తకైజీ తెలిపారు. కస్టమర్ల నుంచి తమ కార్లకు ఇదే స్థాయిలో మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాజాగా హర్యానాలోని ఖార్‌ఖోడాలో కొత్త




మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# రూ.10 లక్షల బీమాతో తపాలా ధీమా.. ఇవీ డిటైల్స్

కరోనా మహమ్మారి తర్వాత ప్రజల్లో ఆరోగ్యం పట్ల, తమ కుటుంబాల భద్రత పట్ల శ్రద్ధ పెరిగింది. తమకు, తమ కుటుంబాలకు ప్రమాద బీమా కోసం కొత్త పాలసీలను తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ప్రమాద బీమా పాలసీ తీసుకోవడం చాలా ముఖ్యం. తక్కువ ప్రీమియంతోనే ఇండియా పోస్టాఫీసు బెటర్ ప్లాన్‌తో కూడిన యాక్సిడెంటల్ బీమా పాలసీ తీసుకొచ్చింది. ఈ పాలసీలోనూ రెండు ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఏటా రూ.299, రూ.399 ప్రీమియం ఆప్షన్లతో వేర్వేరుగా బెనిఫిట్లు అందిస్తున్నది.రూ.399 ప్రీమియం కింద పాలసీ తీసుకున్న వ్యక్తి ఏదైనా ప్రమాదంలో మరణిస్తే రూ.10 లక్షల వరకు బెనిఫిట్ లభిస్తుంది. శాశ్వత వైకల్యానికి గురైనా, పాక్షిక వైకల్యానికి గురైనా కూడా రూ.10 లక్షల కవరేజీ ఫెసిలిటీ ఉంటుంది. రూ.60 వేల వరకు వైద్య ఖర్చులకు క్లయిమ్ చేసుకోవచ్చు. ప్రమాదం జరిగినప్పుడు వైద్య ఖర్చుల కింద రూ.30 వేలు పొందొచ్చు. పాలసీ దారు మరణిస్తే, కుటుంబానికి రూ.10 లక్షల బెనిఫిట్స్‌తోపాటు ఇద్దరు పిల్లల ఉన్నత విద్యా అవసరాలకు రూ.లక్ష వరకు చెల్లిస్తుంది ఇండియన్ పోస్టాఫీస్. దవాఖానలో చికిత్స పొందుతున్న వారికి పది రోజుల వరకు రోజుకు రూ.1000 చొప్పున చెల్లిస్తుంది. కుటుంబ రవాణా ప్రయోజనం కింద అసలు లేదా రూ.25వేలల్లో ఏది తక్కువైతే అది పే చేస్తుంది.రూ. 299 ప్రీమియం కింద కూడా రూ.399 ప్రీమియం పాలసీ రక్షణలు, ఆప్షన్లన్నీ వర్తిస్తాయి. ఈ రెండు ప్రీమియంల ఆప్షన్లలో ఒకే ఒక్క తేడా ఉంటుంది. రూ.299 ప్రమాద రక్షణ పథకంలో మరణించిన వారి పిల్లల విద్యా అవసరాలకు సాయం ఫెసిలిటీ ఉండదు.18-65 ఏండ్ల మధ్య వయస్సు గల వారంతా ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులే. అటువంటి వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో అందరికీ ప్రమాద బీమా అత్యవసరమే. వినియోగదారులకు మెరుగైన సేవల కోసం ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, టాటా ఏఐజీ సంయుక్త ఆధ్వర్యంలో ప్రమాద బీమాకు తపాలా శాఖ.. గ్రూప్ యాక్సిడెంటల్ గార్డ్ అనే కొత్త పాలసీని తీసుకొచ్చింది.అతి తక్కువ వార్షిక ప్రీమియం రూ.299, రూ.399లకే అత్యధిక బెనిఫిట్లు లభిస్తాయి. ఈ పథకంలో చేరదల్చుకున్న వారు సమీప




పోస్టాఫీసులో సంప్రదించాలి. పోస్ట్‌మ్యాన్‌కు ఫోన్ చేసినా వారు ఇంటికొచ్చి సేవలందిస్తారు. కనుక ప్రతి ఒక్కరూ ఈ స్కీమ్‌ను వినియోగించుకోవాలని ఆర్థిక వేత్తలు, బీమా రంగ నిపుణులు సూచిస్తున్నారు.రూ.399 ప్రీమియం కింద బెనిఫిట్లుఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ప్రీమియం : రూ.399. పాలసీ దారు మరణిస్తే బెనిఫిట్ : రూ.10 లక్షలు.శాశ్వత అంగ వైకల్యం : రూ.10 లక్షలు.పాక్షిక అంగ వైకల్యం : రూ.10 లక్షలు. వైద్య ఖర్చులు : రూ. 60 వేలు. ప్రమాదవశాత్తు వైద్య ఖర్చు: రూ.30 వేలు ఇద్దరు పిల్లల విద్యా అవసరాలు : రూ. లక్ష లేదా 10% దవాఖానలో రోజువారీ ఖర్చు (10 రోజుల వరకు) : రూ.1000. కుటుంబ రవాణా ప్రయోజనం : రూ.25వేలు లేదా అసలు.. ఏది తక్కువైతే అది.రూ.299 ప్రీమియం ఆప్షన్ బెనిఫిట్లు విద్యా అవసరాలకు ఇద్దరు పిల్లలకు రూ.లక్ష సాయం మినహా అన్ని ఫీచర్లు వర్తింపు.

# వన్‌టైం ఇన్వెస్ట్‌మెంట్.. కనీస పెన్షన్
# రూ.1000 ఎల్ఐసీ సరళ్ పెన్షన్ యోజన బెనిఫిట్స్


40 ఏండ్ల నుంచి 80 ఏండ్ల లోపు వయస్సు గల వారి కోసం భారతీయ జీవిత బీమా సంస్థ (%ూ×జ%) పెన్షన్ స్కీమ్ అందుబాటులోకి తెచ్చింది. సరళ్ పెన్షన్ యోజన పేరిట తీసుకొచ్చిన ఈ బీమా పథకంలో పలు బెనిఫిట్లు ఉన్నాయి. ఒక్కసారి పెట్టుబడి పెడితే చాలు.. జీవిత కాలం అంతా బీమా పాలసీ దారు.. అటుపై నామినీ, వారసులు పెట్టుబడి మొత్తం పొందొచ్చు.40 ఏండ్లు దాటిన వారు పెట్టుబడి పెట్టిన వెంటనే పెన్షన్ పొందొచ్చు. కనీస ఫించను రూ.1000 నుంచి ప్రారంభం అవుతుంది. గరిష్ట పరిమితేమీ లేదు. ఇమిడియెట్ యాన్యుటీ క్యాటగిరీలోకి వచ్చే ఎల్ఐసీ సరళ్ పెన్షన్ పథకం కొనుగోలు చేసినప్పుడే ఎంత పెన్షన్ వస్తుందో తెలుసుకోవచ్చు.సరళ్ పెన్షన్ స్కీమ్ కింద రెండు ఆప్షన్లు ఉన్నాయి. మొదటి ఆప్షన్ ఎంచుకుంటే పాలసీదారు జీవితాంతం పెన్షన్ పొందొచ్చు. ఆయన తర్వాత పూర్తి మొత్తం పెట్టుబడి నామినీకి చెల్లిస్తారు. రెండో ఆప్షన్‌లో ఉమ్మడిగా తీసుకునే జాయింట్ లైఫ్ ఆప్షన్ కింద పాలసీదారుకు.. తదనంతరం వారి జీవిత భాగస్వామికి పెన్షన్ లభిస్తుంది. భార్యాభర్తలిద్దరూ మరణించాక వారి వారసులకు పెట్టుబడి మొత్తం చెల్లిస్తారు. పాలసీదారులు ఒకసారి స్కీమ్ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత మార్చడానికి వీల్లేదు.40 ఏండ్లు దాటిన వారు ఈ పెన్షన్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టొచ్చు. 80 ఏండ్ల లోపు వారూ ఈ పాలసీలో చేరొచ్చు. నెలకు కనిష్టంగా రూ.1000 చొప్పున పెన్షన్ పొందేలా.. సంవత్సరానికి రూ.12 వేల పెన్షన్ వచ్చేలా యాన్యుటీ పాలసీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికి ఎటువంటి లిమిట్ లేదు.60 ఏండ్ల ప్రవీణ్ కుమార్ఎల్ఐసీ సరళ్ పెన్షన్ యోజన స్కీమ్‌లో తొలి ఆప్షన్ ఎంచుకుని రూ.10 లక్షలు ఇన్వెస్ట్‌మెంట్ చేశాడనుకుందాం.. అలా చేస్తే ఏటా రూ.58,590 ఫించను వస్తుంది. అతడి భార్య లలితా కుమారితో కలిసి రెండో ఆప్షన్ ఎంచుకున్నట్లయితే రూ.58,250 పెన్షన్ పొందుతారు. ఫస్ట్ ఆప్షన్ ప్రకారం జీవితం అంతా పెన్షన్ పొందిన పాలసీదారుడు మరణించిన తర్వాత పూర్తి మొత్తం నామినీలకు చెల్లిస్తారు. రెండో ఆప్షన్ కింద పాలసీదారులు మరణిస్తే వారి జీవిత భాగస్వాములకు.. భార్యాభర్తల ఇద్దరి తదనంతరం వారి వారసులకు మొత్తం పెట్టుబడి పే చేస్తారు.ఎల్ఐసీ సరళ్




పెన్షన్ కింద (యాన్యుటీ) బీమా పాలసీ తీసుకున్న వ్యక్తి, ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు, ప్రత్యేకించి ఆ వ్యక్తిపై ఆధార పడిన వారు తీవ్ర అనారోగ్యానికి గురి కావచ్చు. అటువంటప్పుడు ఈ పెన్షన్ స్కీమ్‌లో చేరిన ఆరు నెలల తర్వాత బీమా బాండ్ స్వాధీనం చేయడానికి కొన్ని రూల్స్ అనుమతిస్తాయి. స్కీమ్‌లో చేరిన ఆరు నెలల తర్వాత కొంత లోన్ ఫెసిలిటీ కూడా ఎల్ఐసీ కల్పిస్తోంది. యాన్యుటీ బాండ్‌గా పరిగణిస్తున్న ఈ సరళ్ పెన్షన్ యోజన బీమా పాలసీని ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వారికి ఎల్ఐసీ ప్రత్యేక ప్రోత్సాహం ప్రకటించింది.

# భారీగా క్రెడిట్ కార్డులు రద్దు.. ఎందుకో తెలుసా

గత ఏప్రిల్‌లో ఆర్బీఐ జారీ చేసిన ఆదేశాలతో ఈ ఏడాది రెండో త్రైమాసికంలో గణనీయ స్థాయిలో క్రెడిట్ కార్డుల రద్దు పెరిగింది. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో 2.55 మిలియన్ల క్రెడిట్ కార్డులు రద్దు కావడంతో ప్రస్తుతం మార్కెట్‌లో 77.7 మిలియన్ల క్రెడిట్ కార్డులు హల్‌చల్ చేస్తున్నాయి. కరోనా మహమ్మారి తర్వాత అన్ సెక్యూర్డ్ లెండింగ్ బిజినెస్ వేగం పుంజుకోవడంతోపాటు నెలవారీగా సగటున కొత్తగా 15 లక్షల క్రెడిట్ కార్డులు మార్కెట్‌లోకి వస్తున్నాయి. క్రెడిట్, డెబిట్ కార్డుల వాడకంపై బ్యాంకులకు ఆర్బీఐ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. మరోవైపు క్రెడిట్ కార్డుల వాడకం రోజురోజుకు పుంజుకుంటున్నది. వరుసగా గత ఆరు నెలల్లో ప్రతి నెలా రూ. లక్ష కోట్ల మార్క్‌ను దాటేసింది. ఫెస్టివ్ సీజన్‌లో క్రెడిట్ కార్డులతో రూ. 1.22 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి.ఏడాది కాలానికి పైగా వాడని క్రెడిట్ కార్డులను రద్దు చేసేయాలని బ్యాంకులను ఆర్బీఐ ఆదేశించింది. క్రెడిట్ కార్డు ఇన్ యాక్టీవ్‌గా ఉన్నందున రద్దు చేస్తున్నామని యూజర్‌కు సమాచారం ఇచ్చిన నెల రోజుల్లో రిప్లయ్ రాని పక్షంలో ఆ క్రెడిట్ కార్డు అకౌంట్ రద్దు చేయాలని స్పష్టం చేసింది. ఒకవేళ సదరు క్రెడిట్ కార్డుపై బకాయిలు ఉన్నట్లయితే, వాటి చెల్లింపులు పూర్తయ్యాక రద్దు చేయాలని సూచిచింది. రద్దు చేసిన తర్వాత నెల రోజుల్లోపు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీకి డేటాను అప్‌డేట్ చేయాలని పేర్కొంది.దేశంలోనే అత్యధికంగా క్రెడిట్ కార్డులు గల హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్ కు సంబంధించి రెండో త్రైమాసికంలో 16.2 లక్షలు రద్దయ్యాయి. దేశంలోని రద్దయిన వివిధ బ్యాంకుల క్రెడిట్ కార్డుల్లో హెచ్డీఎఫ్సీ బ్యాంక్ అత్యధికం. జూలై నెలాఖరు నాటికి దాదాపు 1.8 కోట్ల క్రెడిట్ కార్డులు ఉంటే, సెప్టెంబర్ నెలాఖరు నాటికి 16.32 మిలియన్లకు పడిపోయాయి. 'మేం కొత్తగా 12 లక్షల క్రెడిట్ కార్డులు జారీ చేయడంతో ఇప్పుడు 16.3 మిలియన్ల క్రెడిట్ కార్డులు మార్కెట్‌లో ఉన్నాయని హెచ్డీఎఫ్సీ బ్యాంక్ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) చెప్పారు.క్రెడిట్ కార్డులను అత్యధికంగా రద్దు చేసిన బ్యాంకుల్లో రెండో స్థానంలో యాక్సిస్ బ్యాంక్ నిలిచింది. గత సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 1.10 మిలియన్లకు పైగా క్రెడిట్ కార్డులను రద్దు




చేసింది. ఫలితంగా జూలైలో 10 మిలియన్ల క్రెడిట్ కార్డులు ఉంటే, సెప్టెంబర్ నాటికి 8.82 మిలియన్ల కార్డులను యూజర్లు వినియోగిస్తున్నారని యాక్సిస్ బ్యాంక్ తెలిపింది. మరో ప్రైవేట్ బ్యాంక్ ఐసీఐసీఐ బ్యాంక్ 4,09,147 కార్డులను కోల్పోయింది. కెనరా బ్యాంక్ 3,54,413 క్రెడిట్ కార్డులు, యెస్ బ్యాంక్ 40,567, స్టాండర్డ్ చార్టర్డ్ 1,04,432 క్రెడిట్ కార్డులను నష్టపోయింది.ఇదిలా ఉంటే, ఎస్బీఐ కార్డులు సెప్టెంబర్ త్రైమాసికంలో కొత్తగా 2,93,368 జత కలిశాయి. ప్రీ-బేస్డ్ కార్డులే 95 శాతం ఉండటంతో ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఎస్బీఐ కార్డులరద్దుపై పెద్దగా ప్రభావం చూపలేదని తెలుస్తున్నది. కొత్తగా కొటక్ మహీంద్రా బ్యాంక్ 2,47,813 , ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ 1,61,443, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 1,08,334 , ఆర్బీఎల్ బ్యాంక్ 92,545 కార్డులు పెంచుకున్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038